RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 150 | జూన్ 29 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 150 | JUN 29 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


కేంద్రం సహకారంతోనే సమగ్ర అభివృద్ధి మంత్రి సీతక్క

2

## రాబోయే 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ ఆర్థిక భవిష్యత్తుకు సంబంధించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒక ప్రతిష్టాత్మకమైన ప్రణాళికను ప్రకటించారు. రాబోయే 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, అలాగే భారత స్వాతంత్ర్య శతవార్షికోత్సవం జరుపుకునే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఒక జాతీయ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా దాదాపు 5 శాతంగా ఉందని, 2047 నాటికి ఈ భాగస్వామ్యాన్ని 10 శాతానికి పెంచి రెట్టింపు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ లక్ష్యాల సాధన కోసం పాలన, పరిశ్రమలు మరియు అట్టడుగు స్థాయి ఆర్థిక కార్యకలాపాలలో నూతన సాంకేతికతలను అనుసంధానించడం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రగతి ప్రయాణంలో రాష్ట్రంలోని 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కూడా భాగస్వాములను చేస్తున్నామని,

➤ మిగతా 2వ పేజిలో..

## జీవితం పరుగుపందెంలాంటిది కాదు

### బీజేపీ జాతీయ నేత నితిన్ నబీన్



**వరంగల్ జనసంఘర్షణ**

జీవితం అనేది వంద మీటర్ల పరుగు పందెం లాంటిది కాదని, అది మన ఓపికకు మరియు నిలకడకు పరీక్ష అని బీజేపీ జాతీయ నేత నితిన్ నబీన్ వ్యాఖ్యానించారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ క్యాంపస్‌లో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో ఎదురైన సవాళ్లపై ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. తాను చిన్న వయసులోనే అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చానని, ప్రారంభంలో భవిష్యత్తుపై కొంత గందరగోళం ఉన్నప్పటికీ, ఏ పని చేసినా తనదైన ముద్ర ఉండాలని గట్టిగా నిశ్చయించుకున్నట్లు తెలిపారు. అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో పూర్తి చేయడమే తన బలమని పేర్కొన్న ఆయన.. నేటి యువత వేగంగా లక్ష్యాలను చేరాలనే ఆరాటంలో ఉందని, అయితే ఏ పనినైనా ఓపిక, నిలకడ, పూర్తి శక్తితో చేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని హితవు పలికారు. ఇదిలావుండగా, రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని నితిన్ నబీన్ ఘనంగా

➤ మిగతా 2వ పేజిలో..

## రామాలయ విరాళాల దుర్వినియోగంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరణ



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆలయ నిధుల వినియోగంలో భారీగా అవకతవకలు జరిగాయని, దీనిపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేత కోర్టు పర్యవేక్షణలో, ఒక నిర్ణీత కాలవ్యవధిలో నిష్పాక్షిక విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ

## సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని



**సీషెల్స్ జనసంఘర్షణ**

భారత్-సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహబంధాన్ని చాటుతూ సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆ దేశానికి వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాజధాని విక్టోరియాలో నిర్వహించిన ఈ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీ, నౌకాదళ విభాగాలు ప్రత్యేకంగా కవాతు నిర్వహించాయి. భారత సైనికులు మార్చ్ ఫాస్ట్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ గౌరవ సూచకంగా లేచి నిలబడి వారికి అభివాదం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పరేడ్‌లో భారత సైన్యానికి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ చేసిన మార్చ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వీరితో పాటు భారత నౌకాదళ సిబ్బంది కూడా కవాతులో భాగస్వాములయ్యారు. ఈ వేడుకల కోసం భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్

➤ మిగతా 2వ పేజిలో..

## దేశీయ మార్కెట్‌లో పాత బంగారం అమ్మకాలు ఊపు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దేశీయ మార్కెట్‌లో పాత బంగారం అమ్మకాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. గడిచిన ఏడాది కాలంగా అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆకాశమే హద్దుగా పెరిగిన పసిడి ధరలు, గత కొన్ని వారాలుగా తగ్గుముఖం పట్టడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. భవిష్యత్తులో బంగారం ధరలు మరింత పతనం కావచ్చుననే ఆందోళనల నడుమ, ఇన్వెస్టర్లు తదితరులు తమ వద్ద ఉన్న పాత బంగారాన్ని విక్రయించి లాభాలను సొమ్ము చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం.. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశీయ కుటుంబాలు సుమారు 50 టన్నుల బంగారాన్ని విక్రయించాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 43 శాతం అధికం కావడం గమనార్హం. రానున్న రోజుల్లో 10 గ్రాముల

➤ మిగతా 2వ పేజిలో..

## భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుంది

### ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ మిశ్రా

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుందని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ మిశ్రా స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన త్రైమాసిక, వార్షిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) గణాంకాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన 20వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన

➤ మిగతా 2వ పేజిలో..

# రాబోయే 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ

**మొదటిపేజీ తరువాయి..** ఇందులో భాగంగానే ఈ ఏడాది వారికి రూ. 21,000 కోట్ల రుణాలను అందించగా.. ఎన్‌పీఏలు (నిరర్థక ఆస్తులు) దాదాపు సున్నా శాతంగా ఉండడం విశేషమన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడిదారుల నమ్మకానికి రెండు ప్రధాన అంశాలు దోహదపడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు మారినా ఇక్కడి పారిశ్రామిక విధానాలలో స్థిరత్వం కొనసాగడం, సులభతర వాణిజ్య నిర్వహణ (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0) పెట్టుబడిదారులకు గొప్ప భరోసానిస్తున్నాయని చెప్పారు. గతంలో ఉన్న సింగిల్ విండో వ్యవస్థ ద్వారా 21 రోజుల్లోనే అనుమతులు మంజూరవుతుండగా.. ప్రస్తుతం సాంకేతికత ఆధారంగా మరింత పారదర్శకతను పెంచి, పెండింగ్ అనుమతుల స్థితిని రియల్-టైమ్‌లో ట్రాక్ చేసే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. గత శతాబ్దపు 1950-70వ దశకాలలో నగరంలో ఏర్పాటైన ప్రతిష్టాత్మక సంస్థల పునాదులపై అభివృద్ధి చెందిన తెలంగాణ రక్షణ, ఏరోస్పేస్ రంగాలు.. ఇప్పుడు ఐటీ, ఫార్మా ఎగుమతులను కూడా మించిపోయే స్థాయికి చేరాయని మంత్రి ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఔటర్ రింగ్ రోడ్, రాబోయే రీజినల్ రింగ్ రోడ్‌లతో పాటు వరంగల్, ఆదిలాబాద్‌లలో ప్రతిపాదించిన కొత్త విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల ద్వారా జిల్లా కేంద్రాలకు కూడా హైదరాబాద్ స్థాయి కనెక్టివిటీని విస్తరించనున్నట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే 30,000 ఎకరాల 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని పూర్తిగా నెట్-జీరో, కాలుష్య రహిత పర్యావరణ నగరంగా అభివృద్ధి చేయనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. ఇందులో 200 ఎకరాలలో ప్రత్యేకంగా ఏఐ సిటీ, గ్రీన్ ఫార్మా యూనిట్లు, అన్ని వర్గాల ప్రజలకు అనువైన నివాస ప్రాంతాలతో పాటు దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మొట్టమొదటి 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' కొలువుదీరనున్నాయని చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (మీవీజు) బలోపేతానికి రాబోయే ఐదేళ్ల కోసం రూ. 600 కోట్లు కేటాయించామని, ప్రతి జిల్లాలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. పరిశ్రమల స్థాపన కోసం స్థలాన్ని శాశ్వతంగా కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, లీజుకు తీసుకునే సరికొత్త విధానాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టామని.. ఇది కరోనా మహమ్మారి వల్ల ఆర్థికంగా నష్టపోయిన పారిశ్రామికవేత్తలకు ప్రారంభ పెట్టుబడి భారాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే పారిశ్రామిక పార్కులలో 25 శాతం స్థలాన్ని మహిళా పారిశ్రామికవేత్తలకే కేటాయించనున్నట్లు వెల్లడించారు. అలాగే, ఆర్థిక సహాయం పొందడంలో, ఆధునిక సాంకేతికతను అందుకోవడంలో ఇబ్బందులు పడుతున్న చిన్న పరిశ్రమల అండ కోసం ప్రభుత్వం 'ఇండస్ట్రీ హెల్త్ క్లినిక్స్'ను ప్రారంభించిందని తెలిపారు. తమ ప్రభుత్వం కేవలం ఒక 'నియంత్రణాధికారిగా కాకుండా పారిశ్రామిక సహాయకారిగా' మాత్రమే వ్యవహరిస్తుందని, ఈ విధాన స్థిరత్వమే అంతర్జాతీయ పెట్టుబడిదారుల దృష్టిలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెడుతుందని మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

# రామాలయ విరాళాల దుర్వినియోగంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరణ

**మొదటిపేజీ తరువాయి..** సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు పలు అనుమానాలకు తావిస్తోందని, విచారణ ఆలస్యమైతే నిందితులు ఎలక్ట్రానిక్ ఆధారాలను సైతం తుడిచిపెట్టే ప్రమాదం ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి ఈ అంశాన్ని అత్యవసరంగా భావించి వెంటనే విచారణ చేపట్టాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే ఈ వాదనలతో ఏకీభవించని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ షీల్ నాగులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. ప్రస్తుతానికి ఈ కేసులో వెంటనే విచారణ జరపాల్సినంత అత్యవసర పరిస్థితులేవీ లేవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పిటిషనర్‌ను ఉద్దేశించి "ఇప్పుడే మిన్ను విరిగి మీద పడదు కదా.. అంత తొందరెందుకు?" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రస్తుతానికి మెన్షన్ స్లిప్ సర్క్యులేట్ చేయాలని సూచించిన కోర్టు, సుప్రీంకోర్టు పునఃప్రారంభమైన తర్వాతే ఈ కేసును లిస్ట్ చేసి సాధారణ ప్రక్రియలో విచారణ చేపడతామని స్పష్టం చేసింది.

మరోవైపు ఈ వివాదానికి సంబంధించి ఫైజాబాద్ బార్ అసోసియేషన్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిధుల దుర్వినియోగం కేసులో నిందితులుగా ఉన్న వారి తరఫున స్థానిక న్యాయవాదులు ఎవరూ కూడా వకాలత్ పుచ్చుకోవద్దని, ఒకవేళ ఈ నిబంధనను ఉల్లంఘించి నిందితుల పక్షాన వాదిస్తే కఠిన క్రమశిక్షణా చర్యలతో పాటు ఐదు లక్షల రూపాయల జరిమానా విధిస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు కలికా ప్రసాద్ మిశ్రా మీడియాకు తెలిపారు. గతంలో 2005లో రామమందిరంపై దాడి జరిగిన సమయంలోనూ నిందితుల తరఫున వాదించేందుకు ఫైజాబాద్ కోర్టు న్యాయవాదులు ఎవరూ ముందుకు రాకుండా ఇలాంటి నిర్ణయమే తీసుకోవడం గమనార్హం.

# జీవితం పరగుపందెంలాంటిది కాదు

**మొదటిపేజీ తరువాయి..** ప్రారంభించారు. ఇదే వేదిక నుంచి ఆయన వర్చువల్ విధానం ద్వారా తెలంగాణలోని మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను కూడా ఒకేసారి ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నాటి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు, ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని బలంగా వినిపించిన దివంగత నేత సుష్మా స్వరాజ్ సేవలను కూడా ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. గతంలో దేశవ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలు గెలిచినప్పుడు.. అందులో ఒకటి తెలంగాణ (హన్మకొండ) నుంచేనని ఆయన గుర్తుచేశారు. ఈ స్థాయికి చేరడానికి ఎంతో మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు.

తెలంగాణలో బీజేపీ అధికారానికి ఎంతో దూరం లేదని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మూలలోనూ కమలం వికసించి, భగవాధ్వజం ఎగరడం ఖాయమని నితిన్ నబీన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని, ప్రజావ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్న ప్రస్తుత ప్రభుత్వాన్ని గద్దె దించుతారని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తీవ్రంగా పోరాడి ఎలాగైతే విజయం సాధించామో, తెలంగాణలోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. బెంగాల్‌లో పార్టీని బలోపేతం చేసిన సునీల్ బన్సల్ ఇక్కడే ఉన్నారని, తెలంగాణలో కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడి పార్టీని గెలిపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్న 'వికసిత భారత్' లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలి అంటే తెలంగాణలోనూ 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగబోయే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించబోతోందని జోస్యం చెప్పిన ఆయన.. సాయంత్రం పార్టీకి చెందిన బీఎల్‌ఓలు, బూత్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.

# దేశీయ మార్కెట్‌లో పాత బంగారం అమ్మకాలు ఊపు

**మొదటిపేజీ తరువాయి..** బంగారం ధర మరింత తగ్గే అవకాశం ఉందన్న అంచనాలతో, లాకర్లలో ఉన్న ఆభరణాలను చాలామంది నగదుగా మార్చుకుంటున్నట్లు ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, క్రూడాయిల్ ధరల పెరుగుదల మరియు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉందన్న అంచనాలు ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరలపై ఒత్తిడిని పెంచుతున్నాయి. సాధారణంగా అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే బంగారంపై పెట్టుబడులు తగ్గుముఖం పడతాయి. ప్రస్తుతం భారతీయుల వద్ద దాదాపు 30 వేల టన్నుల బంగారం నిల్వలు ఉన్నట్లు అంచనా. అయినప్పటికీ దేశీయ అవసరాల కోసం భారత్ ప్రతి ఏటా పెద్ద ఎత్తున పసిడిని దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇప్పుడు పాత బంగారం ఈ స్థాయిలో రీసైక్లింగ్ మార్కెట్‌లోకి రావడం దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక రకంగా మేలు చేకూరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గత ఏడాది (2025)లో 125 నుంచి 150 టన్నుల పాత బంగారం మార్కెట్‌కు రాగా, ప్రస్తుత ట్రెండ్ ఇలాగే కొనసాగితే ఈ ఏడాది అది 200 నుంచి 250 టన్నులకు చేరే అవకాశం ఉంది. ఇదే గనుక జరిగితే దేశీయంగా బంగారం దిగుమతులపై పెట్టే వ్యయం (ఇంపోర్ట్ బిల్లు) గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

## సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలు

**భద్రాద్రి**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారుల దీర్ఘకాలిక సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 'కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' కొత్తగూడెం బ్రాంచ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయం ఎదుట సోమవారం ఈ ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలు జూలై 13 వరకు నిరంతరాయంగా కొనసాగుతాయని, రానున్న రోజుల్లో వివిధ విభాగాలకు చెందిన అధికారులు దశలవారీగా ఈ దీక్షల్లో పాల్గొంటారని సంఘ నాయకులు వెల్లడించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సింగరేణి అధికారులకు దక్కాల్సిన న్యాయమైన హక్కులు లభించే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని కోల్ ఇండియా అధికారులకు అమలు చేస్తున్న విధివిధానాలను, లబ్ధిని సింగరేణి అధికారులకు కూడా వర్తింపజేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. కోల్ ఇండియా తరహాలోనే ఇక్కడి అధికారులకు కూడా పే అప్‌గ్రేడేషన్ వర్తింపజేయాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ (పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే) బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. వీటితో పాటు కోల్ ఇండియాతో సమానంగా అలవెన్సులు, ఇతర సర్వీస్ బెనిఫిట్స్ కల్పించడంతో పాటు సింగరేణి సంస్థకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. సింగరేణి యాజమాన్యంతో పాటు

# సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని

**మొదటిపేజీ తరువాయి..** ఇక్షాక్ సర్వే నౌకలు కూడా అక్కడకు చేరుకున్నాయి. భారత రక్షణ విభాగాలు, నౌకాదళ బ్యాండ్ ఈ స్వర్ణోత్సవాల్లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న పటిష్టమైన సముద్ర తీర రక్షణ సహకారానికి ప్రతీక అని భారత నౌకాదళం స్పష్టం చేసింది. ఈ అద్భుత వేడుకల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా స్పందిస్తూ, సీషెల్స్ ప్రభుత్వం అందించిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భారత ఆర్మీ, నౌకాదళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న నిరంతర స్నేహానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇదే వేడుకల వేదికపై ప్రధాని మోదీకి సీషెల్స్ దేశపు అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్'ను ఆ దేశ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఘనంగా బహూకరించారు. దీంతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, రక్షణ సంబంధాలు మరింత బలపడినట్లు స్పష్టమవుతోంది.

# భారత ఆర్థిక వ్యవస్థ పూర్తి స్థాయిలో పుంజుకుంది

**మొదటిపేజీ తరువాయి..** మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం పటిష్ఠమైన రికవరీని సాధించిందని కొనియాడారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం సాక్ష్యాధారాలు, కచ్చితమైన డేటా ఆధారంగానే ఉంటుందని పీకే మిశ్రా వివరించారు. దేశం సాధించే ప్రగతిని, సంక్షేమ పథకాల అమలు తీరును నిరంతరం కొలవడానికి నమ్మకమైన డేటా ఎంతో అవసరమని, 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ డేటా ఆధారిత నిర్ణయాలే దిక్సూచిగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా భారీ మొత్తంలో సమాచారం అందుబాటులోకి వస్తోందని, మంత్రిత్వ శాఖల డిజిటల్ కార్యకలాపాల ద్వారా జనరేట్ అవుతున్న ఈ డేటాను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని తెలిపారు. విభిన్న శాఖల డేటాను ఒకదానితో ఒకటి అనుసంధానించడం, సంప్రదాయ సర్వే సమాచారంతో ఈ అడ్మినిస్ట్రేటివ్ డేటా సరిపోలేలా నాణ్యతను మెరుగుపరచడం, అధికారిక గణాంకాల పరిధిని విస్తృతం చేస్తూ విశ్వసనీయ సమాచారాన్ని అందుబాటులోకి తేవడం దీని ప్రధాన ఉద్దేశమని మిశ్రా వెల్లడించారు. నిర్ణయాలను మరింత సమగ్రంగా, వేగంగా తీసుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత అద్భుతమైన అవకాశాలను కల్పిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అదే సమయంలో సాంకేతికతను సరిగ్గా ఉపయోగించుకునేలా మానవ వనరుల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని, ఏఐ అందించే ఫలితాలను క్షేత్రస్థాయిలో సరిచూసుకోవడం కూడా అంతే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## కేంద్రం సహకారంతోనే సమగ్ర అభివృద్ధి

**న్యూఢిల్లీ**

కేంద్ర ప్రభుత్వం అందించే పూర్తి సహకారంతోనే రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సుకు హాజరైన ఆమె.. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమస్యలు, నిధుల విడుదల అంశాలపై వినతిపత్రం సమర్పించారు. 'వికసిత్ గ్రామాలు-2047' అనే ఉన్నతమైన ఆశయం నెరవేరాలన్నా, గ్రామీణ ప్రాంతాలు స్వయంసమృద్ధి సాధించాలన్నా రాష్ట్రాలపై కేంద్రం అదనపు ఆర్థిక భారం మోపకూడదని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు.

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న 'విబిజి రామ్' (ఎదీ+ =ూవీ) పథకంలోని 60:40 నిధుల వ్యయ విధానంపై తెలంగాణ ప్రభుత్వం తన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఈ నూతన ఆర్థిక సమీకరణ వల్ల రాష్ట్రాలపై ఊహించని రీతిలో భారీ ఆర్థిక భారం పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒకవేళ కేంద్ర నిబంధనలు నచ్చక రాష్ట్రం సొంతంగా కొత్త పథకం తెచ్చుకుంటే కేంద్ర నిధులు పూర్తిగా నిలిచిపోయి, 100 శాతం భారం రాష్ట్రమే భరించాల్సి వస్తుందని వివరించారు. ఈ అంశంపై జూలై 2న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకోనుందని ఆమె వెల్లడించారు. అలాగే, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్నట్లుగానే 100 శాతం వేతనాల విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించి కూడా పాత పద్ధతిలోనే 75 శాతం కేంద్ర

# సర్ ప్రక్రియలో పాల్గొన్న టీడీపీ నేత ముద్రగడ వంశీ, సర్పంచ్ రమేష్ బాబు

- బోగస్ ఓట్ల తొలగింపుపై ప్రత్యేక నిఘా.. అర్హులైన యువతకు ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం
- ఓటర్ల పునఃపరిశీలన ప్రక్రియ ప్రారంభం: ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



ఇల్లందు జూన్ 29 (జన సంఘర్షణ)

నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్ల నమోదు, సవరణలకు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, అందుకోసం తమ ఓటు మరియు కుటుంబ సభ్యుల ఓట్ల మ్యాపింగ్‌ను ఖచ్చితంగా చూసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక ప్రక్రియలో భాగంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న ఓటర్ల పునఃపరిశీలన సరళిని వారు పరిశీలించి, స్థానిక ప్రజలకు ఈ ప్రక్రియపై కీలకమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కోసం బూత్ లెవెల్ అధికారులు (బి ఎల్ ఓ లు) నేరుగా ప్రతి ఇంటికి వస్తారని తెలిపారు. అధికారులు అందించే నిర్ణీత ఫారమ్‌లో ఓటర్లు తమ సరైన వివరాలను నమోదు చేసి, ఫోటోను జతపరిచి తిరిగి వారికి జాగ్రత్తగా అప్పగించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో బిఎల్ఓలు, బిఎల్ఏల పాత్ర ఎంతో కీలకమైనదని వారు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎలాంటి తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బోగస్ ఓట్ల తొలగింపుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వారు నొక్కి చెప్పారు. అర్హత లేని వారిని గుర్తించి అప్రమత్తంగా వ్యవహరించాలని, చనిపోయిన వారి ఓట్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో అర్హత కలిగిన నూతన యువ ఓటర్లను గుర్తించి, వారి పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసే బాధ్యతను కూడా అధికారులు, ప్రతినిధులు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటర్ పేరు మీద వచ్చే ఫారమ్ తిరిగి ఇవ్వబడదు కాబట్టి, వివరాలు నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ప్రజలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. ఒకవేళ ఫారమ్ నింపే ప్రక్రియలో ఏదైనా సందేహం ఉంటే.. వెంటనే తమ పరిధిలోని బి ఎల్ ఓలను, బిఎల్ఏలను లేదా స్థానిక సర్పంచ్‌ను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే 2002 నుండి ఇక్కడ ఓటు వేయని ఈ ఊరి కోడళ్ళు, తమ స్వగ్రామాల్లోని కుటుంబ సభ్యుల (తల్లిదండ్రులు లేదా తాతల) ఓటు వివరాలను తెలుసుకుని ఇక్కడ కొత్తగా నమోదు చేసుకోవాలని సూచించారు. నెల రోజుల పాటు సుదీర్ఘంగా సాగే ఈ ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియలో నియోజకవర్గ ప్రజలు, యువత ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ ధనసరి వంశీ, వార్డు సభ్యులు అజయ్, భద్రు, వసంతతో పాటు గ్రామస్థులు విజయ్, నాని, రాజేష్, శ్రీనివాస్, అనిల్, శ్రీను, బాలా, శంకర్, దివ్య, కవిత, స్వప్న, శ్రావణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత.. తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచన.




ఇల్లందు జూన్ 29 (జన సంఘర్షణ)

ఇల్లందు పురపాలక సంఘ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్రా డానియల్ అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పురపాలక పరిధిలోని ప్రజల మౌలిక వసతులు, ఇతర ప్రజా సమస్యలపై కౌన్సిల్ సభ్యులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాల వల్ల ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య విభాగాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణ, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు తమ తమ వార్డుల్లో ఎదురవుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆయన అధికారులను పురమాయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, కమిషనర్ సందీప్, కౌన్సిల్ సభ్యులు సైదిమియా, అజ్మీర వంశీ, ఖష్బు మునావర్, చిల్లా విజయ భారతి, కో-ఆప్షన్ సభ్యులు, పురపాలక అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పేరు ఇందిరమ్మ ఇల్లు.. తరలించేది నారాయణఖేడ్

- ఇది నిజాంసాగర్ ఇసుక మాఫియా దందా
- రెవెన్యూ, భూగర్భ గనుల శాఖకు ముడుపులు





నారాయణఖేడ్/జూన్ 29/(జనసంఘర్షణ)

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచిపోతున్న వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాలు లేక అన్నదాత ఆకాశం వైపు ఎదురు చూస్తుంటే, ఇసుక మాఫియా మాత్రం తమ ఆస్తులు పెంచుకోవడానికి పెద్ద ఎత్తున మంజీరా నదిలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి బోర్లన్నీ ఎత్తివేశాయి. అయినప్పటికీ ఇసుక మాఫియా అధికార పార్టీ అండదండలతో, అధికారుల అండతో నిజాంసాగర్ గేట్ల సమీపంలో మంజీరా నదిలో పెద్ద ఎత్తున చేరిన ఇసుకలు కొంతమంది అధికార పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పి పెద్ద ఎత్తున ట్రాక్టర్లు, గాడిదల ద్వారా ఇసుకను తరలించి డంపు చేసి నారాయణఖేడ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏమైనా అంటే తాము అధికార పార్టీ నాయకులను అంటూ అధికారులకు బెదిరింపులకు పాల్పడుతూ పెద్ద ఎత్తున నిజం సాగర్ ప్రాజెక్టు వద్ద అక్రమ ఇసుక దందా కొనసాగుతుంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను నారాయణఖేడ్ ప్రాంతాలకు తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు మాఫియా. ఈ ఇసుక తరలింపులో కొంతమంది అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళ్ళముందే ప్రకృతిని నాశనం చేస్తుంటే సంబంధిత శాఖ అధికారులు తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవడానికి ఇసుక మాఫియాకు అండగా నిలుస్తున్నారు. ఫలితం మంజీరా నదిలో ఇసుక తరలిపోతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కాసులకు కక్కుర్తి పడకుండా ప్రకృతిని విచ్ఛిన్నం చేసే ఇసుక మాఫియాపై కొరడా విధించాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళా భవనం ప్రారంభం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మహిళా భవనాన్ని ప్రారంభించారు.
- గ్రామ సర్పంచిని పాలకవర్గాన్ని మండలంలోని ముందుగా నిర్మించినందుకు అభినందించారు.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ సంఘాల భవనాలు నిర్మాణం చేపట్టింది. అందులో భాగంగా తొనిగండ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్లన్న శివకుమారి నాగులు గ్రామపంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో నిర్మించిన మహిళా భవనాన్ని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల భవనాలకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలో తొలిగండ్ల గ్రామ సర్పంచ్ మొట్టమొదటిసారిగా భవనాన్ని నిర్మించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇలాగే మండలం, నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో మంజూరైన మహిళా సంఘం భవనాలను త్వరితగతిన నిర్మించాలని ఆయన ఆయా గ్రామాల సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దుర్గయ్య,వార్డు సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రామాయంపేట మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు దేమే యాదగిరి, పంచాయతీ కార్యదర్శి మమత, ఇతర శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీరా ఈరి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్





సింగరేణి మండలం ప్రతినిధి: (జన సంఘర్షణ)

మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ భిక్యా తండాకు చెందిన బీ ఆర్ ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న తల్లి అయిన అజ్మీరా ఈరి అనారోగ్యంతో కన్నుమూయడంతో, వారి పార్థివదేహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడేయ రాములు నాయక్ సోమవారం నివాళులర్పించారు. భిక్యా తండాలోని వారి నివాసానికి చేరుకున్న రాములు నాయక్, అజ్మీరా ఈరి పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. అజ్మీరా ఈరి మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కూడా ఆమెకు ఘన నివాళులర్పించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మకమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, ఏఎంసీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు భూక్య రాంకిషోర్, జర్పుల ప్రసాద్, బానోతు కోటి, గుగులోత్ హారు, వాంకుడోత్ కరణ్ సింగ్, వాంకుడోత్ విజయ్, జూపల్లి రాము, రాజేష్ తదితరులు పాల్గొని అజ్మీర ఈరి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

# పేరుపల్లి గ్రామంలో గురమ్మ తల్లి సన్నిధిలో ఆంబోతు విడుదల ఘనంగా జరుపుకున్న జాతర

- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గ్రామస్తులు గ్రామ పెద్దలు



కారేపల్లి మండలం ప్రతినిధి: (జన సంఘర్షణ)

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామంలోని గురమ్మ తల్లి దేవస్థానం వద్ద గ్రామ దేవత ఆశీస్సులతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఆంబోతు (ఎద్దు) విడుదల కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ శ్రేయస్సు, పంటల సమృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ దేవుని పేరుమీద ఆంబోతును వదిలారు. ఈ సందర్భంగా భక్తులు గురమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు, గ్రామ ప్రజలకు భోజన వసతులు కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# మంచి భావంతో ఉన్న గ్రామ సర్పంచ్



కారేపల్లి ప్రతినిధి:(జన సంఘర్షణ)

ఈ రోజు అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని భిక్య తండా గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అజ్మీరా ఈరి భౌతిక కాయానికి నివాళులర్పించడం జరిగింది. అలాగే, వారి కుటుంబానికి సానుభూతి సూచకంగా సంత్వన నిధి క్రింద రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ.. "ఈ క్లిష్ట సమయంలో అజ్మీరా ఈరి కుటుంబానికి గ్రామ పంచాయతీ తరఫున అండగా ఉంటాం. కుటుంబ సభ్యులు ధైర్యంగా, మనోధైర్యంతో ఈ కష్టాన్ని ఎదుర్కోవాలని కోరుకుంటున్నాం. భగవంతుడు మృతుని ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం." అని తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బెంచీలు, కుర్చీలు, ప్లేట్లు పంపిణీ

- చేసిన దాతగా నిలిచిన వ్యక్తి ఎంఏ అకీమ్ డాక్టర్,, సామాజిక సేవకర్త...

పొతంగల్/జూన్ 29/(జన సంఘర్షణ)



పోతంగల్ మండలం దోమలేడిగిలో యూపీఎస్ స్కూల్ విద్యార్థులకు ప్రముఖ సామాజిక సేవాకర్త, డాక్టర్. ఎంఏ. హకీమ్ బెంచీలు, కుర్చీలు,65 50లంచ్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఇంచుమించుగా 50వేల ఖర్చుతో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ముఖ్య అతిథిగా జుబేర్ కోటగిరి మండల్ అధ్యక్షుడు తేల రవికుమార్, పొతంగల్ అధ్యక్షుడు సుద్దాం నవీన్, సమీర్ తదితరులు, పాల్గొని విద్యార్థులకు అందజేశారు. అనంతరం స్థానిక విఠలేశ్వర ఆలయం వద్ద డాక్టర్. హకీమ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

జన సంఘర్షణ
మంగళవారం 30 జూన్ 2026

# మైనార్టీల అభ్యున్నతే లక్ష్యం

❑ **జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ చైర్మన్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)

మైనార్టీల అభ్యున్నతే తమ లక్ష్యమని, జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషిచేద్దామని మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ ఎం.డి. సూఫీ జానీ తెలిపారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్‌గా నియమితులైన ఎం.డి. సూఫీ జానీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీ సందర్భంగా జిల్లా అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యాభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ ఎం.డి. సూఫీ జానీ మాట్లాడుతూ.. మైనార్టీల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు అవసరమన్నారు. జిల్లాలోని మైనార్టీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధిలో మైనార్టీల పాత్ర కీలకమని, సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందితేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని ఎం.డి. సూఫీ జానీ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మైనార్టీ వర్గాలు పూర్తి సహకారం అందిస్తాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో యువత విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ప్రత్యేక శిక్షణా



కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ అమీరుద్దీన్, మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యాంసుందర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ఆదిల్ పాషా, షేక్ అక్బరుద్దీన్, షేక్ ఫస్యుద్దీన్, షేక్ ఖాజా, ఎజాజ్, షానవాజ్, నదీమ్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# జక్కన్నపేట గ్రామంలో సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణకు డస్ట్ బిన్స్ డ్రమ్ముల ఏర్పాటు

❑ **గ్రామ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)

హవేలీ ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ నాలుగు రకాల చెత్త వర్గీకరణ గురించి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రతకు ఇది అత్యంత ముఖ్యమని గ్రామ పంచాయతీలో అన్ని రకాల పనిచేస్తున్న సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులతో వివరించి అవగాహన కల్పించడం జరిగింది. (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్)ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీల కనకమ్మ,పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు బుర్కయాదగిరి, కొరబోయిన నాగమణి యాదయ్య, గంట నాగమణి నర్సింలు అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్,పారిశుధ్య కార్మికులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోస్టర్ ప్రకారం చెత్తను నాలుగు రంగుల బుట్టల్లో వేరు చేయాలని తెలిపారు. పచ్చ రంగు బుట్ట తడి చెత్త, మిగిలిన ఆహారం, వంటగది చెత్త,కూర గాయలు, పండ్ల తొక్కలు, వాడిపోయిన పూలు, మాంసం వ్యర్థాలు మొదలైనవి. (ఇవి కంపోస్టింగ్‌కు ఉపయోగ పడతాయన్నారు) నీలి రంగు బుట్ట పొడి చెత్త కాగితం, అట్ట పెట్టెలు, ప్లాస్టిక్ వస్తువులు, లోహపు వస్తువులు మొదలైనవి. (రీసైకిల్ చేయదగినవి, చేయలేనివి రెండు వేరుగా ఉంచాలన్నారు). ఎరుపు రంగు బుట్ట శానిటరీ చెత్త డయాపర్లు,శానిటరీ ప్యాడ్స్, నాప్‌కిన్స్, కాండమ్స్ మొదలైనవి.(ఆరోగ్యానికి సంబంధించిన వ్యర్థాలు).నలుపు రంగు బుట్ట ప్రత్యేక జాగ్రత్త చెత్త పెయింటింగ్ డబ్బాలు,బల్బులు,పురుగు మందుల డబ్బాలు, టాయిలెట్స్ క్లీనర్స్, గడువు



ముగిసిన మందులు, వాడిన సిరంజీలు, బ్యాటరీలు మొదలైనవి వేర్వేరు బుట్టలలో వేయాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.

# ఎక్సలెంట్ డిస్ట్రిక్ట్ సెక్రటరీగా లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)

ఆపద సమయంలో రక్త, అవయవ దానాలు ప్రాణదానం తో సమానమని లయన్స్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. ఆదివారం సాయంత్రము కొంపల్లి కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్ లో జరిగిన "దిల్సే డిస్ట్రిక్ట్ అవార్డుల ప్రధానోత్సవం "లో గత సంవత్సర కాలంగా లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రక్త, అవయవ దానాల అవగాహనకు విశేష కృషి సలపినందులకు గాను అలాగే తాను రూపొందించిన 26 గోడ పత్రికల ద్వారా లయన్స్ జిల్లా 320- డి లోని పట్టణ, మారుమూల గ్రామాలలో సైతం యువతకు, ప్రజలకు వివిధ కార్యక్రమాలను రూపొందించి, రక్తదాన శిబిరములను నిర్వహించి, ఆపద సమయంలో అవసరం ఉన్నవారికి రక్తమును అందుబాటులో ఉంచి, సేవలను అందించినందులకు గాను ఉత్తమ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. లయన్స్ గవర్నర్ లయన్ ఏ. అమర్నాథ్ రావు, లయన్ చీటీ ప్రకాష్ రావు పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లతో




కలిసి అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ సి.హెచ్ ప్రకాశరావు మాట్లాడుతూ ..సృష్టికర్త మనిషిని సృష్టిస్తే ఆ మనిషి చేయగలిగిన మహత్తర దానములు "అత్యంత మహోన్నతమైనవి, పునర్జన్మను ప్రసాదించేవి, జన్మకు విలువనిచ్చేది. రక్త, అవయవదానంలని అన్నారు. ప్రమాదములు సంభవించిన సమయంలో రక్తం, అవయవాలు అందక ఎందరో మృత్యువాత పడుతున్నరని, అందుకే ఆరోగ్య వంతులు, యువతి, యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, చనిపోయిన తర్వాత శరీరాలను పూడ్చడమో, కాల్చడము చేయకుండా అవయవాల దానానికి కృషి చేయాలని లయన్ ఏ. అమర్నాథరావు పిలుపునిచ్చారు. లయన్స్ సభ్యులు రోజువారి కార్యక్రమాలలో, పుట్టినరోజు, వివాహ దినోత్సవ సమయాలలో రక్త, అవయవ దానం లను ఒక ప్రత్యేక సేవ కార్యక్రమంగా చేపట్టాలని లయన్ డాక్టర్ ఎం విజయలక్ష్మి గవర్నర్ ఎలెక్ట్ విజ్ఞప్తి చేశారు. ఈ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో లయన్స్ 320 -డి జిల్లా క్యాబినెట్ సభ్యులు, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లాలు, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలు, ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, బైంసాలకు చెందిన లయన్స్ సభ్యులు, రామాయంపేట లయన్స్ సభ్యులు పాల్గొని చక్కని గోడపత్రికల ద్వారా అవగాహన కల్పిస్తున్నందులకు రాజశేఖర్ రెడ్డిని అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

❑ **జిల్లా కలెక్టర్ డిప్రతిమా సింగ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)



సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్‌లు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో 83 దరఖాస్తులను స్వీకరించారు. అందులో భూ భారతి 33, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్లు 4, సాధారణ 32, మొత్తం 83 దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తక్షణమే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

బీబీపేట్ జూన్ 29 ( జన సంఘర్షణ )



కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని తుజలపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు తుజాల్ పూర్ లో తలారి కమల్ కుమార్ నూతన గృహానికి ముగ్గు పోయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కలకుంట్ల రాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, కార్యకర్తలు బోట్ల నర్సింలు. సోమ బాబు, అక్కమొల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మృతి చెందిన యువకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ఎంఏ హకీమ్

కొల్లూరు/జూన్ 29/(జన సంఘర్షణ)



పోతంగల్ మండలంలోని కొల్లూరు గ్రామంలో గత వారం రోజుల క్రితం ప్రమాదశత్తు మరణించిన కుటుంబానికి పోతంగల్ బి ఆర్ఎస్ నాయకుడు సామాజిక సేవాకర్త డాక్టర్ హకీమ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి నిరుపేదలకు మా కుటుంబానికి తోడుగా ఉన్న అఖిముకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు జుబేర్, కోటగిరి మండల బీఆర్ఎస్ నాయకుడు తేళ్ల రవికుమార్,పోతంగల్ మండల బీఆర్ఎస్ నాయకులు సూదం నవీన్, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం, స్థానిక నాయకులు కోమటి గంగాధర్, ఉప సర్పంచ్ భీమ్రావు, యూత్ బీఆర్ఎస్ నాయకుడు సాయి నాథ్,నాయకులు రమేష్, దశమంతరావు, దత్త గౌడ్, శంకర్, సలీం, అజిమ్, నర్సింలు, మేత్రి గంగారాం, సాయిబాబు, హుస్సేన్, రవి, సుధా బాబు, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

❑ **రామాయంపేట మండలం అక్కన్నపేటలో ఇంట్లోకి వెళ్లిన దంపతులు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఇందిరమ్మ పథకంలో భాగంగా మంజూరైన ఇంటిని నిర్మించి సోమవారం గృహప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన బక్కయ్య లక్ష్మి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును సోమవారం గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఇంట్లో హోమం, సత్యనారాయణ వ్రతం చేశారు. ఇంటికి వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాగి అనిల్ కుమార్, కొత్త తెనుగు సాయి కుమార్, గ్రామ యువకులు పాల్గొన్నారు.




# మల్లన్న స్వామి ఆలయంలో ఏరువాక సంబరాలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)



ఏరువాక పౌర్ణమి సందర్భంగా మెదక్ మండలంలోని మంభోజిపల్లి శివారులో ఉన్న కొయ్యగుట్ట శ్రీ మల్లికార్జున (మల్లన్న) స్వామి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ఏరువాక సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక పూజారి మల్లన్న స్వామి మాట్లాడుతూ.. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు తమ వ్యవసాయానికి ఆధారమైన ఆవులను పూజించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమని తెలిపారు. పశుసంపదకు గౌరవం తెలిపే ఉద్దేశంతో ఈ ఆచారాన్ని పాటిస్తారని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. రైతులు తమ పశు వులను అలంకరించి పూజలు నిర్వహిస్తూ ఏరువాక పౌర్ణమి వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.

# ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారి ఆలయానికి వరాల జల్లు

❑ **12 కాటేజీల నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు మంజూరు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29 (జన సంఘర్షణ)



భక్తుల కొంగు బంగారంగా కొలిచే ఏడుపాయల అమ్మవారి ఆలయం ప్రతీ నిత్యం భక్తులతో కిటకిటలాడుతోంది. అమ్మవారి ఆలయ పరిసరాలలో కనీస సౌకర్యాలు లేక భక్తులు అనేక అవస్తలు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఆలయ అభివృద్ధికి వరాల జల్లుకురిపించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంతంలో కాటేజీల నిర్మాణం కోసం రూ. 7 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఆలయం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. ఈవిషయం టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ సోమవారం స్వయంగా తెలిపినట్టు వెల్లడించారు. భవిష్యత్లో ఆలయ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఇప్పుడు అమ్మవారి కరుణతో అభివృద్ధి చూస్తున్నారని, అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్టే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో మరెన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అమ్మవారిని కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే అబిప్రాయపడ్డారు.

# రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 29: (జన సంఘర్షణ)



రామాయంపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ స్వయంగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ), హాస్పిటల్ సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్, రామాయంపేట మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ 5 ఏళ్ల లోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదు. పిల్లల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి. వైద్యుడిగా నాకు పోలియో ప్రమాదం తెలుసు. మెదక్ నియోజకవర్గాన్ని పోలియో రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం" అని పిలుపునిచ్చారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. రామాయంపేట మండలంలో ఇంటింటి సర్వే ద్వారా అందరు చిన్నారులకు చుక్కలు వేస్తున్నామని, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా చిన్నారులకు చుక్కలు వేయడంతో తల్లిదండ్రుల్లో ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు పల్స్ పోలియోపై అవగాహన కల్పించారు.

# సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని బాన్సువాడ ఆర్డీఓకు వినతిపత్రం

కామారెడ్డి బ్యూరో /జూన్ 29/(జన సంరక్షణ)



రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, బీర్కూర్ మాజీ జెడ్పీటీసీ కిషోర్ యాదవ్, బాన్సువాడ మాజీ జెడ్పీటీసీ కొత్తకొండ భాస్కర్, దుర్కి గ్రామ సర్పంచ్ ఉడుతల ఉమా నారాగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రైతులతో కలిసి బాన్సువాడ ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోకుండా కాపాడాలంటే నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైమద్, శంకర్, పలువురు రైతులు పాల్గొని, సాగునీటి విడుదలకు మద్దతుగా బాన్సువాడ ఆర్డీఓ కి వినతిపత్రం సమర్పించారు.

# జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిగా ముకుంద రెడ్డి బాధ్యతలు

కామారెడ్డి బ్యూరో / జూన్ 29/(జన సంఘర్షణ)



అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, జిల్లా మధ్యనిషేధ అబ్కారీ అధికారి, కామారెడ్డి గా విధులు నిర్వహించిన బి. హనుమంత రావు పదోన్నతిపై జిల్లా మధ్యనిషేధ అబ్కారీ అధికారి, మల్కాజ్గిరికి బదిలీ అయ్యారు. స్థానంలో పదోన్నతిపై బి. ముకుంద రెడ్డి బదిలీపై వచ్చి, సోమవారం జిల్లా మధ్యనిషేధ, అబ్కారీ అధికారి, కామారెడ్డిగా బాధ్యతలు స్వీకరించారు.

# ఫెర్టిలైజర్ యాప్‌ను రద్దు చేయాలి

- సీ పి ఎం జిల్లా కార్యదర్శి డిమాండ్
- యాప్ ద్వారా యూరియా నమోదు పద్ధతి రద్దు చేయాలి
- సాగు చేస్తున్న రైతులందరికీ యూరియా అందించాలి
- రైతులకు సరిపడా యూరియా అందించాలి.
- ఎకరానికి ఒక బస్తా నిబంధన ఎత్తివేయాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 29(జనసంఘర్షణ):



చర్ల మండలంలో రైతులందరికీ సరిపడా యూరియా అందించాలని, యాప్ ద్వారా యూరియా నమోదు పద్ధతి రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం పొడుపుగంటి సమ్మక్క అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల మండలంలో 26వేల ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతం కావడంతో యాప్ ద్వారా ఆదివాసీ రైతాంగం యూరియా నమోదు చేసుకునే అవకాశం లేదని అన్నారు. పట్టాలు లేని రైతులకు, కౌలు రైతులకు యూరియా అందే అవకాశం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి యాప్ ద్వారా కాకుండా సాగు చేస్తున్న రైతులందరికీ యూరియా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులందరికీ సరిపడా యూరియా నిల్వలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల స్వర్ణోత్సవ బస్సు యాత్రను అడ్డుకుంటాం

- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్
- తుడుం దేబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 29(జనసంఘర్షణ):

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, చర్ల మండల కేంద్రం సుబ్బంపేట గ్రామంలో, తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య ఆధ్వర్యంలో తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ రోడ్డును దిగ్బంద చేసి నిరసన తెలిపి ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సరిహద్దులో లంబాడీల స్వర్ణోత్సవ బస్సు యాత్రను బద్దలు కొట్టడానికి ప్రతి గూడెం యువత సిద్ధంగా ఉండాలని ఉమ్మడి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల తుడుందెబ్బ కమిటీలు అడ్డుకుంటామని, ముక్తకంఠంతో తెలిపారు. 1976 సంవత్సరంలో దొడ్డి దారిన కలిపిన లంబాడీలు, ఎమర్జెన్సీ కాలాన్ని వక్రీకరించి భారత రాజ్యాంగంకి విరుద్ధంగా షెడ్యూల్ ట్రైబ్స్ లో ఉన్నామని అబద్దాలు చెప్తూ, రిజర్వేషన్ మొత్తం కూడా కొల్లగొడుతూ ఐఏఎస్, ఐపీస్, ఐ ఆర్ ఎస్, ఐ ఎఫ్ ఎస్ నుంచి అటెండర్ వరకు ఉద్యోగాలు అనుభవిస్తూ అసలైన అడవి బిడ్డలకి దక్కాల్సిన ఉద్యోగ రిజర్వేషన్లు కోల్లగొడుతూ, రాజకీయ రిజర్వేషన్లు కూడా మొత్తం అనుభవిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. లంబాడీలు ఈ దేశ సంచర జాతులు, బ్రిటిష్ ప్రభుత్వంలో క్రిమినల్ ట్రైబ్స్ గా చలామణి అయ్యారు. చరిత్రలో ఈ దేశ మూలవాసి , ఆదివాసి కొన్నివేల సంవత్సరాల క్రితం ఆది అనే మొదటి వాడిగా మానవ నాగరికతని, పర్యావరణాన్ని ప్రపంచ మానవాళికి మనుగడ పురోగతిని సాధించిన గొప్ప జాతీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు వాసం ముసలయ్య, భద్రాద్రి జిల్లా



అధ్యక్షులు ధారబోయిన రమేష్, ఆదివాసీ స్టూడెంట్ జేఏసీ కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దోర, తుడుందెబ్బ భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అనిల్, ఉద్యోగ జేఏసీ సభ్యులు సరేం సమ్మయ్య,తుడుదెబ్బ మండల నాయకులు పూనెం రవికిరణ్, కోరం భిక్షపతి, కలం శ్రీను,సోడి రవి,సరేం హరిదీప్, ఇర్ప భరత్, ఇర్ప అరుణ్, సోడి సందీప్, అలెం కిషోర్, కుర్సం హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితుడుకు అండగా నిలిచిన బాల్య మిత్రులు

- 55 వేల రూపాయలు ఆర్థిక సహాయం
- మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత
- మేమున్నామంటూ కుటుంబానికి భరోసా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భూర్గంపాడు మండలం, జూన్ 29(జనసంఘర్షణ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాకలో జూన్ 9న ద్విచక్ర వాహన ప్రమాదంలో చెలికాని ప్రవీణ్ కొడుకుని కోల్పోయాడు. క్రిటికల్ కండిషన్ నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రవీణ్ కు 1999-2000 వ సంవత్సరం కొర్రాజుల గుట్ట స్కూల్, భద్రాచలంలో 10వ తరగతి చదువుకున్నటువంటి చిన్ననాటి స్నేహితులు అమ్మాయిలు, అబ్బాయిలు అందరూ కలిసి ఆదివారం ప్రవీణ్ ఇంటికి వచ్చి పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 55 వేల రూపాయలు, మూడు నెలలకు సరిపడా సుమారు 15 వేల రూపాయలు నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. అదేవిధంగా 1997-1998 వ సంవత్సరం సారపాక గవర్నమెంట్ స్కూల్లో 7వ తరగతి చదువుకున్నటువంటి స్నేహితులు కూడా ప్రవీణ్ కి 10000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహన ప్రమాదంలో ప్రవీణ్ తన కుమారుడిని కోల్పోవడం, తను కూడా ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడం చాలా



దురదృష్టకరమన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మేమున్నామంటూ స్నేహితులందరూ ప్రవీణ్ కు అండగా నిలిచారు. స్నేహితులంటే కష్టసుఖాలు ఎల్లప్పుడూ తోడుగా ఉండేవాడే నిజమైన స్నేహితులు ప్రవీణ్ కుటుంబానికి మా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది, ప్రవీణ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు :సత్రాల రమేష్,గున్నేపల్లి రాజు, తిరుక్కోవళ్ళూరి శేషగిరి, వేముల దుర్గారావు, ఆచంటి పురుషోత్తం, గుమ్మడి మురళి,రౌతు కోటేశ్వరరావు,పతకమూడి లక్ష్మణ్,సిద్ధి రాజు ఇంకా కొంత మంది స్నేహితులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం జూన్ 29(జనసంఘర్షణ):



చర్ల గ్రామ పంచాయతీ పరిధిలో గాదె సుధాకర్ నాగమణి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకలో చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, నూతన గృహంలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని అన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నూతన గృహంలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని గాదె సుధాకర్,నాగమణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డ్యూయల్ డెస్క్‌ల పంపిణీ

కామారెడ్డి బీబీపేట్ జూన్ 29 ( జన సంఘర్షణ )



సోమవారం బీబీపేట్ మండలంలోని బీబీపేట్ పట్టణ, తుజాల్ పూర్ శేరి బీబీపేట్ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డ్యూయల్ డెస్క్‌లు కెపి రాజారెడ్డి జనసేన ట్రస్టు నుండి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి తమ సొంత నిధులతో ట్రస్ట్ నుండి ప్రతి విద్యార్థి గౌరవంగా కూర్చొని చదవాలి... ప్రతి ప్రభుత్వ పాఠశాల మెరుగైన మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందాలి అనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్ గౌడ్, అల్లం ప్రవీణ్, నరేందర్, స్వామి గౌడ్, దేవరాజ్ గౌడ్, పోసు శివ, తలారి విజయ్, ఇటికల సూర్యం, మెట్టు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి ప్రాంగణాన్ని కాపాడుకుందాం

- ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయొద్దని విద్యార్థుల ఉద్యమం

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 29, (జన సంఘర్షణ):




సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ ను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయవద్దంటూ పీహెచ్‌డీ స్కాలర్లు, వివిధ విభాగాల విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్ ను కాపాడాలని, తెలుగు వర్సిటీని పరిరక్షించాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. సేవ్ తెలుగు యూనివర్సిటీ అంటూ కొద్ది రోజులుగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌డీ స్కాలర్ జనార్దన్ మాట్లాడుతూ.. స్థలాభావంతో విద్యార్థులు ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో అభివృద్ధి చేయాల్సింది పోయి ప్రైవేటు వ్యక్తులకు కేటాయించాలని నిర్ణయించడం ఆందోళనకరమని అన్నారు. ప్రాచీన వస్తువులను భద్రపరచాలి అంటే, పక్కనే ఉన్న స్టేట్ మ్యూజియంలో ఉంచొచ్చని, అంతేకానీ ఓ మాజీ ప్రొఫెసర్ కు చెందిన చెందిన వస్తు ప్రదర్శనకు వర్సిటీని కట్టబెట్టడం సరికాదని అన్నారు. రూపాయి, అర్ధరూపాయికి లీజుకు ఇచ్చేందుకు ఇది అపురూపమైన తెలుగు యూనివర్సిటీ అని గుర్తించుకోవాలని సూచించారు. ఉన్నత విద్యావంతులు, చదువు విలువ తెలిసిన జయధీర్ తిరుమలరావు లాంటి వ్యక్తులు తెలుగు వర్సిటీని తమ చేతుల్లోకి తీసుకోవాలనుకోవడం సరికాదని సూచించారు. తక్షణమే అటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వర్సిటీలో అక్రమంగా ఉంచిన వారి వస్తువులను బయటకు విసిరేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ డీ స్కాలర్లు, గోపాల్, రాంబాబు, సురేష్, హ్యూమన్ రైట్స్ స్టేట్ కమిటీ మెంబర్ మోహన్,




ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, జ్యోతిష్యం డిపార్ట్మెంట్ ఇంచార్జి డా. బీవీ సత్యనారాయణ,జ్యోతిషం,జర్నలిజం విద్యార్థులు కొండూరి కోటిబాబు, నరేష్, సిహెచ్. హరీష్, కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబు, ప్రశాంత్, నదియా, లీలావతి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# నా భార్య గత మూడు రోజుల నుంచి కనిపించడం లేదు

- నేటి నరేష్ తన సొంత గ్రామానికి రప్పించుకొని ఆయనతో అక్రమ సంబంధం పెట్టుకుని అక్కడే ఉంటుంది






రుద్రూరు/జూన్ 29/(జన సంఘర్షణ)

గత మూడు రోజుల నుంచి చొప్పదండ గ్రామంలోనే ఆయనతోపాటు గడిపిన నా భార్య రుద్రూరు నా భార్య చీటికి మాటికి నేత్రి నరేష్ గ్రామము మల్లాపూర్ గ్రామ సమీపం ధర్మారం మండలం పెద్దపల్లి జిల్లా ఆ పరిసర ప్రాంతంలో వెళ్లి ఆయనతో ఒక గదిలో లేదా లాడ్జిలో గడిపి సుమారు ఒక వారం పాటు ఆయనతో కలిసి వస్తుందని, ఆయనతో అక్రమ సంబంధం పెట్టుకుని నాకు నా ఇద్దరు ఆడపిల్లలకు తీరని మోసం చేస్తుందని, గత మూడు రోజుల క్రితం కూడా కరీంనగర్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న చొప్పదండ గ్రామంలో రూము లేదా లాడ్జిలో రహస్యంగా గడిపి ఉన్నారని ఇంటికి వెళితే చిన్న కూతురు ఆమె లేరని నరేష్ తో గడపడానికి వెళ్లిందని, గతంలో కూడా చాలాసార్లు కరీంనగర్ ఆ పరిసర ప్రాంతంలోకి వెళ్లి ఆయనతో గడిపి వస్తుందని నాకు నా పిల్లలకు తీరని మోసం చేయడం జరుగుతుందని, ఈ విషయం గురించి ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో రుదురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్టు స్వామి తెలిపారు. తన భార్య చీటికిమాటికి నేతిరి నరేష్ ఉంటున్న ప్రదేశానికి వెళ్లి ఆ గ్రామానికి వెళ్లి మూడు లేదా ఐదు రోజులు ఆయనతో గడిపి వస్తుందని, వారితో పాటు ఆమె వద్ద రహస్య సిమ్ములు ఉన్నాయని వాటితో వారు మాట్లాడుకుంటున్నారని, అంతేకాకుండా ఆయన ఒక ఈఎంఐ ఫోన్ తో పాటు మరో సెకండ్ హ్యాండ్ ఫోను ఆమెకు ఇవ్వడం జరిగిందని, రహస్య సిములతో ఇద్దరు మాట్లాడుకుంటున్నారని దీనిపై పోలీసులు విచారణ చేసి తనకు న్యాయం చేసి తనకు నా పిల్లలకు న్యాయం చేయాలని ఆయన కోరడం జరిగింది. ఈ సందర్భంగా తన ఫిర్యాదు ఎస్సై తీసుకొని రేపు మాట్లాడదామని పిలిపిస్తామని తనకు హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

# పేద పిల్లల చదువు కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధం

- ప్రముఖ సామాజిక సేవాకర్త,బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్.ఎం ఏ.హకీమ్
- దోమలేడిగి గ్రామంలో విద్యార్థులకు బెంచీలు, ప్లేట్లు, కుర్చీలు అందజేసిన డాక్టర్ హకీమ్




కోటగిరి,/జూన్ 29/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం దోమలేడిగి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ సామాజిక సేవాకర్త డాక్టర్ ఎంఏ.హకీం అండగా నిలిచారు. స్థానిక నాయకుడు కోమటి గంగాధర్ కోరిక మేరకు ఇటీవల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన హకీమ్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చారు. విద్యార్థులకు అవసరమైన బెంచీలు, కుర్చీలు,లంచ్ ప్లేట్లు అందజేశారు. సోమవారము పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు బెంచీలు, కుర్చీలు,లంచ్ ప్లేట్లు అందజేశారు. అనంతరం స్థానిక విఠలేశ్వర ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అలాగే సందర్భంగా స్కూల్ హెచ్ఎం సాయిరెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలు పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ హకీంకు ధన్యవాదాలు తెలిపారు. తమ పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని స్థానిక నాయకుల కోరిక మేరకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన హకీంకు ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరారు. హకీమ్ ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ హకీమ్ మాట్లాడుతూ... మనం సంపాదించిన దాంట్లో విద్యాలయాలు పేద ప్రజల చదువుల కోసం ఖర్చు చేస్తే మట్టిలో మాణిక్యాలను వెలికి తీయొచ్చు అని అన్నారు. పేద ప్రజలను చదువుకునేందుకు ప్రోత్సహిస్తే వారిలో దాగి ఉన్న ఆణిముత్యాలను సమాజానికి అందించ వచ్చని చెప్పారు. అందుకోసమే పేద పిల్లల చదువుల కోసం తాను ప్రతినెలా 50వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పేద ప్రజల ఇండ్లలో ఎందరో మేధావులు దాగి ఉన్నారని వారిని ఈ సమాజానికి పరిచయం చేయడమే లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని అన్నారు. ఇప్పటికే మండలంలోని ఆయా స్కూళ్లలో విద్యా వాలంటీర్లను సైతం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పేద పిల్లల చదువుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు జుబేర్, కోటగిరి మండల బీఆర్ఎస్ నాయకుడు తేళ్ల రవికుమార్, పోతంగల్ మండల బీఆర్ఎస్ నాయకులు సూదం నవీన్, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం , స్థానిక నాయకులు కోమటి గంగాధర్, ఉప సర్పంచ్ భీమ్రావు, యూత్ బీఆర్ఎస్ నాయకుడు సాయి నాథ్,నాయకులు రమేష్, దశమంతరావు, దత్త గౌడ్, శంకర్, సలీం, అజీమ్, నర్సింలు, మేత్రి గంగారాం, సాయిబాబు, హుస్సేన్, రవి, సుధా బాబు, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# కమల దళంలో కొత్త జోష్: భద్రాచలం ఓబీసీ మోర్చా బాధ్యతల్లో వెంకటేశ్వరులు

- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా: నియామక పత్రం అందుకున్న దేవరపల్లి వెంకటేశ్వరులు
- భద్రాచలంలో బిజెపి బలోపేతమే లక్ష్యం

భద్రాచలం జూన్ 29 (జన సంఘర్షణ)

భద్రాచలం నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగమైన ఓబీసీ మోర్చా బలోపేతానికి కీలక అడుగు పడింది. భద్రాచలం మండలం బిజెపి ఓబీసీ మోర్చా నూతన మండల అధ్యక్షుడిగా దేవరపల్లి వెంకటేశ్వరులు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఉన్నతాధికారులు ఆయన నియామకాన్ని అధికారికంగా ఖరారు చేశారు.

**బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడి ఆదేశాలు**

బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. జిల్లాలో పార్టీని అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ చేయాలనే వ్యూహంతో, సమర్థులైన నాయకులకు బాధ్యతలు అప్పగించే ప్రక్రియలో భాగంగా దేవరపల్లి వెంకటేశ్వరులను ఈ పదవికి ఎంపిక చేశారు.



**బిజెపి భద్రాచలం మండల అధ్యక్షులు నియామక పత్రం అందజేత**

భద్రాచలంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దేవరపల్లి వెంకటేశ్వరులకు నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. బిజెపి భద్రాచలం మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని వెంకటేశ్వరులు అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి.

**భద్రాచలం పట్టణ, మండల పార్టీ ముఖ్య నాయకుల సమక్షం**

ఈ నియామక పత్రం అందజేత కార్యక్రమం భద్రాచలం పట్టణ, మండల పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఎంతో ఉత్సాహంగా సాగింది. పార్టీ సీనియర్ నాయకులు కుంజా ధర్మా, ములిశెట్టి రామ్మోహన్ రావు, నిడదవోలు నాగబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన అధ్యక్షుడిని అభినందించారు.

**ఓబీసీల సమస్యలపై పోరాటం**

పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం దేవరపల్లి వెంకటేశ్వరులు మాట్లాడుతూ.. భద్రాచలం మండలంలో ఓబీసీ వర్గాల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాల హక్కుల కోసం బిజెపి తరఫున పోరాటాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

**కేంద్ర పథకాల ప్రచారం**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తామని వెంకటేశ్వరులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాల ఫలాలు అందేలా ఓబీసీ మోర్చా కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటిస్తానని ఆయన వివరించారు.

**నాయకత్వానికి కృతజ్ఞతలు**

తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులకు దేవరపల్లి వెంకటేశ్వరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతాపూర్వకంగా చాటిచెప్పారు.

**భద్రాచలం బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షల వెల్లువ**

దేవరపల్లి వెంకటేశ్వరులు నూతన అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల భద్రాచలం బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# తెలుగు యూనివర్సిటీ

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 29, (జన సంఘర్షణ):



రాజధాని నడిబొడ్డున తెలుగు భాష గౌరవ ప్రతీక
పండిత పామరులకు చతుశ్శష్టికళలకూ
ప్రతిభా పాటవాల ప్రదర్శనల రంగస్థలి
సకల కళల నేర్పరి సర్వజనుల మెప్పది
భాష కొరకు నెలకొన్న బొడ్రాయిరా ఆ నిర్మాణం
దేశ భాషల్లో లెస్సైన రాజభాష రాజసమది
మేధావుల పుట్టిల్లు జ్ఞానపుటల పీఠనిధి
తెలుగు భాష శిల్పమది శిథిల గవిగా మార్చొద్దు
మేధకు పురుడోసిన తెలుగు గర్భశిఖరమది
ఓనమాలు, మెరుగులద్ది ఆంగిక ఆహార్యాల
వాచకాలు తీర్చిదిద్ది కళల వ్యాప్తి ఘనులనంపి
గర్వపడే గడప అది సంగీతం ,సాహిత్యం
జానపదం, జర్నలిజం భాషా చరిత్ర ,వాస్తుశిల్ప జ్యోతిష్య,
లలితకళల తోరణమది రాజధాని గుండెలా
రాష్ట్ర ప్రజల శ్వాసలా నగరానికి మకుటంలా
తెలుగు కళల గర్భిణీ అమ్మలాంటి ప్రాకారం
ఆద్యకళల ముసుగొద్దు తెలుగు ప్రజల చైతన్యం
తెలుగు యూనివర్సిటీ ఆదిని అంతం చేసి
ఆద్యమంటూ మురుస్తారా అసలు సిసలు నికార్సైన
భాష అధికార చిహ్నమది విద్యార్థులు మేధావులు
పూర్వులంతా ఏకమై సాధిద్దాం తెలుగు భాష సార్వభౌమ ప్రతీకను
కాపాడుదాం ...తెలుగు యూనివర్సిటీ అస్తిత్వపు ప్రాంగణాన్ని
( సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి కాంపస్ రక్షణ కొరకు)

**-కొండూరి కోటిబాబు**
**హైకోర్ట్ అడ్వకేట్.**
**సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం, హైదరాబాద్.**

# నిండు జీవితానికి రెండు చుక్కలు

- "మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తును కాపాడండి."

పొతంగల్/జిల్లా పల్లి ఫారం/జూన్ 29/(జన సంఘర్షణ)



జిల్లపల్లిఫారం గ్రామంలో ఈ స్కూల్ పాఠశాల పల్స్ పోలియో రెండవ రోజు సోమవారం సందర్భంగా కాలనీలోని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. గ్రామ సర్పంచ్ దస్తగిరి, రాజు మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పసికందు నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయడం వలన పోలియో వ్యాధి రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు..

- ప్రతి పిల్లకు తప్పనిసరి..
- 2 చుక్కలు..సంపూర్ణ రక్షణ



కారేగాం/జూన్ 29/(జన సంఘర్షణ)

"మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తును కాపాడండి." పోతంగల్ మండల కేంద్రంలో 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతి తల్లిదండ్రులకు విజ్ఞప్తి. కారేగాం గ్రామ సర్పంచ్ సునీల్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రేపు మధిర నియోజకవర్గంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా..



అయితే, రైతన్నలకు పెట్టుబడి సాయం అందించే కార్యక్రమంలో ఎలాంటి జాప్యం జరగకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులందరం కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నాము. రేపు సాయంత్రం 4:00 గంటలకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సును లాంఛనంగా నిర్వహిస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరూ తమ తమ గ్రామాల్లోని రైతు వేదికల ద్వారా ఈ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరుతున్నాను. మధిర నియోజకవర్గంలో జరగాల్సిన 'రైతు ఆశీర్వాద సభ'కు సంబంధించిన కొత్త తేదీని వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే త్వరలో ప్రకటిస్తాము. ముందుగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి, అనంతరం లక్షలాది మంది రైతుల సమక్షంలో మరింత ఘనంగా రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తాం. రైతన్నలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఈ మార్పులు చేశాము. అందరూ సహకరించాలని కోరుతున్నాను.

# సదాశివనగర్లో హత్యాయత్నం కేసు: ఇద్దరు నిందితుల అరెస్ట్

కామారెడ్డి,/జూన్ 29 (జన సంఘర్షణ)

సదాశివనగర్లో హత్యాయత్నం కేసు: ఇద్దరు నిందితుల అరెస్ట్ వ్యక్తిగత కక్షతో కారుతో ఢీకొట్టి కర్రతో దాడి మారుతి 800 కారు, చెక్క కర్ర, ఐఫోన్ స్వాధీనం. సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. తేదీ 27-06-2026 రాత్రి సుమారు 8 గంటల సమయంలో ధర్మారావుపేట గ్రామానికి చెందిన గైని రమేష్ తన మోటార్ సైకిల్పై వెళ్తుండగా గుర్తు తెలియని కారు వెనుక నుండి ఢీకొట్టి, అనంతరం చెక్క కర్రతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో గతంలో నమోదైన క్రిమినల్ కేసు కారణంగా ఏర్పడిన వ్యక్తిగత కక్షతో ధర్మారావుపేట గ్రామానికి చెందిన గాండ్ల లావణ్య ఆమె తమ్ముడు గాండ్ల సతీష్ ముందస్తు పథకం ప్రకారం గైని రమేష్ను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో కారుతో అతని మోటార్ సైకిల్ను వెనుక నుంచి ఢీకొట్టి, అనంతరం చెక్క కర్రతో దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర దర్యాప్తు ఆధారాల మేరకు నిందితులు గాండ్ల లావణ్య, గాండ్ల సతీష్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఘటనలో ఉపయోగించిన మారుతి 800 కారు, చెక్క కర్ర, ఐఫోన్ మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. ఘటన స్థలం నుంచి ఇతర భౌతిక ఆధారాలను కూడా సీజ్ చేశారు.నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు సదాశివనగర్ ఎస్ హెచ్ఓ పుష్పరాజ్ తెలిపారు. సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలు, పగలు, ప్రతీకార భావంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం తీవ్రమైన నేరమని అన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్నా చట్టపరమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు. హత్యాయత్నాలు, దాడులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఒడిశాలో ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి నిందితుల అరెస్ట్..**

12 కిలోల గంజాయి, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం దేవున్పల్లి కేసు దర్యాప్తులో కామారెడ్డి పోలీసుల ముందడుగు

కామారెడ్డి జిల్లా దేవున్పల్లి పోలీస్ స్టేషన్లో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసు దర్యాప్తులో జిల్లా పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు బృందాలు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి కేసులో పరారీలో ఉన్న ఇద్దరు అంతర్రాష్ట్ర గంజాయి నిందితులను అరెస్ట్ చేశారు.

**అరెస్టైన నిందితులు:...**

1. రాజు అలియాస్ రాజ్ కిషోర్ ప్రధాన్, 29 సంవత్సరాలు, గుంజిబాడి గ్రామం, సారంగఢ మండలం, కంధమాల్ జిల్లా, ఒడిశా.

2దీపక్ అలియాస్ దీపక్ ప్రధాన్, 20 సంవత్సరాలు, గుంజిబాడి గ్రామం, సారంగఢ మండలం, కంధమాల్ జిల్లా, ఒడిశా.




పోలీసుల విచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో గంజాయిని సాగు చేసి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు అంగీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కరీముల్లాకు సుమారు 387 కిలోల గంజాయిని సరఫరా చేసినట్లు, మిగిలిన 12 కిలోల గంజాయిని చెల్లింపు అనంతరం అందజేయాలని ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక పోలీసు బృందాలు నిందితుల వద్ద నుండి సుమారు రూ.6 లక్షల విలువ చేసే 12 కిలోల గంజాయి, నేరానికి ఉపయోగించిన 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అనంతరం నిందితులను ట్రాన్సిట్ వారెంట్పై కామారెడ్డికి తీసుకువచ్చి, చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ సాగు, రవాణా, విక్రయాలపై కామారెడ్డి జిల్లా పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. డ్రగ్స్కు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ రహిత కామారెడ్డి జిల్లా నిర్మాణమే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మొక్కలు పెంచాల్సిన అధికారులే మొక్కలు తొలగిస్తున్నారు

- పిచ్చి మొక్కలుతొలగిస్తున్నాం.. తాసిల్దార్ లతా
- ప్రకృతి వనంలో చెట్లను తొలగిస్తున్నారు
- గ్రామ కార్యదర్శి జ్యోతి
- మా దృష్టికి రాలేదు... ఎంపీడీవో అనిత రెడ్డి

కామారెడ్డి బ్యూరో /జూన్ 29/(జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న పచ్చదనాన్ని పెంపొందించడానికి ,గత గులాబీ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 232 కోట్ల మొక్కలను నాటారు. కొన్నిచోట్ల పొలంలో నీడ వస్తుందని కొందరు నరికి వేస్తుండగా, మరికొందరు చెట్లను నరికివేసి ఇటుక బట్టీలకు అమ్ముకుంటున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన ఎంపీడీవో, గ్రామ కార్యదర్శులు ఆ వైపు దృష్టి పెట్టకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం నశించిపోతుంది. ముఖ్యంగా ప్రతి గ్రామ గ్రామాన పచ్చదనం పెంపొందించడానికి అవెన్యూ ప్లాంటేషన్ కింద ప్రధానరహదారులకు ఇరువైపులా మూడు కిలోమీటర్ల వరకు మొక్కలు నాటారు . అప్పటి కలెక్టర్ శరత్ కుమార్ ప్రత్యేకంగా ఈ మొక్కల పెంపకం పై దృష్టి పెట్టి. మొక్కలను సంరక్షణ చేపట్టని అధికారులపై వేటు వేశారు. ఆయన చేసిన కృషి వల్ల ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలో పలు మండలాల్లో పచ్చని చెట్లు కనిపిస్తున్నాయి. అలాంటి చెట్లకు ప్రస్తుతం గొడ్డలివేటు పడుతుంది . ఇది ఇలా ఉండగా కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ తాసిల్దార్ కార్యాలయం పక్కన పకృతి వనం ఏర్పాటు చేశారు. ఆ ప్రకృతి వనంలో మొక్కలు వృక్షాలుగా పెరిగి ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తుంది. స్థలం లేకపోవడంతో పాఠశాల ఆవరణలో ఈ ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా మారిన తర్వాత తాసిల్దార్ లతా ,తమ కార్యాలయంలోకి విష పురుగులు వస్తున్నాయని ,పెరిగిన చెట్లను జెసిబి ద్వారా తొలగిస్తున్నారు. ఎంతో ఖర్చు చేసి ప్రకృతి వనంలో మొక్కలు నాటి వృక్షాలుగా పెంచిన తర్వాత ఆ అధికారి ఆ మొక్కలను జెసిపి ద్వారా తొలగించడం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఏమైనా అంటే తమ కార్యాలయం విషపురుగులు వస్తున్నాయని పెరిగిన చెట్లను తొలగిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో అనిత రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన దృష్టికి రాలేదని, తాము ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్ గ్రామపంచాయతీలకే అప్పగించామని వారే వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ఎంపీడీవో మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధితో వెల్లడించారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి జ్యోతి దృష్టికి తీసుకువెళ్లగా తాసిల్దార్ లతా, ప్రకృతి వనాల్లో ఉన్న మొక్కలను తమకు సమాచారం ఇవ్వకుండా తొలగిస్తున్నారని ఆమె వెల్లడించారు. పిచ్చి మొక్కలు కాదు ఏకంగా ప్రకృతి వనంలో ఉన్న చెట్లను జెసిబి ద్వారా తొలగిస్తున్న మాట వాస్తవమని ఆమె అంగీకరించారు. విషయంపై జిల్లా కలెక్టర్కు దృష్టికి తీసుకువెళ్లడం



జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి జ్యోతి వెల్లడించారు. తమకు సమాచారం ఇవ్వకుండా ప్రకృతి వనంలో గాని, అవెన్యూ ప్లాంటేషన్ లో పెంచిన చెట్లను నరికితే అది చట్టరీత్యా నేరమని ఆమె వెల్లడించారు. ఓ తాసిల్దార్ ఉండి తమ కార్యాలయం వద్ద పచ్చని చెట్లతో ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న మొక్కలను జెసిబి ద్వారా తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రజల నుంచి ప్రశ్నలు వెల్లబడుతున్నాయి. తాసిల్దార్ కు మొక్కలు నరికే అధికారం ఎవరిచ్చారు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రకృతి వనంలో జెసిబి పెట్టి మొక్కలు తొలగించిన తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ మహబూబ్నగర్ గ్రామస్తులు కోరుతున్నారు.

# నిర్దేశిత కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో/జూన్ 29/(జన సంఘర్షణ)

భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హ ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, పూరించిన ఫారాలను సేకరించాలని సూచించారు. ఫారాల పంపిణీని జూలై 1 నాటికి పూర్తి చేసి ప్రతిరోజూ పురోగతి నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పేర్లు, ఇంటిపేర్లు, వివాహానంతరం మహిళల ఇంటిపేరు మార్పులు వంటి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచాలని, బూత్ లెవల్ ఏజెంట్లతో తరచూ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఓలతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓ యాప్ను తప్పనిసరిగా వినియోగించాలని, ఎంఎస్ఎస్ వాలంటీర్లు, ఎంసీసీ క్యాడెట్లు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ పూర్తయిన అనంతరం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటికి ప్రక్రియ పూర్తయినట్లు స్టిక్కర్ అతికించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఎన్యూమరేషన్ ఫారంపై సంబంధిత ఓటరు సంతకం ఉండేలా బూత్ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని




ఆదేశించారు.విధుల నిర్వహణ సమయంలో ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన బీఎల్ఓలకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాలు, బీఎల్ఓ కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తయిందని, ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లాలో హెల్ప్డెస్క్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, ఎల్లారెడ్డి ఆర్డీఓ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని నిరుద్యోగ జ్వాల..! దిల్సుఖ్నగర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేసిన డాక్టర్ వివేక్ ..

- నిరుద్యోగుల పోరాటానికి టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత. డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ సంపూర్ణ మద్దతు..

హైదరాబాద్/జూన్ 29/(జన సంఘర్షణ)



జాబ్ క్యాలెండర్ రాకపోతే మరో తెలంగాణ ఉద్యమం తలపించే విధంగా నిరుద్యోగులు సిద్ధం అవ్వాలి.....! హైదరాబాద్ దిల్సుక్ నగర్ వేదికగా ఈరోజు నిరుద్యోగులు చేపట్టిన భారీ ధర్నాలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ పేర్కొన్నారు.

# యూట్యూబ్ చూసి హత్యకు స్కెచ్.. హత్య కేసు ఛేదించిన పోలీసులు

- అంకుశాపూర్ హత్య కేసు ఛేదన.. నిందితుడు అరెస్ట్....

జమ్మికుంట, /జూన్ 29/(జనసంఘర్షణ)



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపెల్లి గ్రామ శివారులో జరిగిన అంకుశాపూర్ హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు హుజురాబాద్ డివిజన్ ఏసీపీ వి. మాధవి తెలిపారు. సోమవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన గంగారపు మహేష్ (40)ను సోమవారం ఉదయం 10.30 గంటలకు అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించాడు. తన వ్యవసాయ భూమి సమీపంలో వ్యవసాయం చేస్తున్న ఓ వివాహిత మహిళతో పరిచయం ఏర్పడిందని, ఆ మహిళపై మృతుడు పైతరి మొగిలి అత్యాచార యత్నానికి పాల్పడగా తాను ఆమెకు అండగా నిలిచి పోలీసులకు ఫిర్యాదు చేయించినట్లు తెలిపాడు. ఆ కేసులో జైలుకు వెళ్లి విడుదలైన తర్వాత మృతుడు తనను తరచూ అవమానిస్తూ, దూషిస్తూ ఉండటంతో పాటు కుటుంబ సమస్యలకు కూడా అతడే కారణమని భావించి కక్ష పెంచుకుని హత్యకు పాల్పడినట్లు నిందితుడు వెల్లడించినట్లు ఏసీపీ చెప్పారు. ఈ నెల 27న పీర్ల పండుగ సందర్భంగా మడిపెల్లి గ్రామానికి వచ్చిన మృతుడిని గమనించిన నిందితుడు ముందుగా యూట్యూబ్లో హత్యలకు సంబంధించిన వీడియోలు, ఆయుధాల తయారీ విధానాలను శోధించిన అనంతరం ఇనుప రాడ్తో అంకుశాపూర్ వెళ్లే రోడ్డుపై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, రక్తపు మరకలున్న లుంగీ, నలుపు రంగు ఫుల్ హ్యాండ్స్ టీ-షర్ట్, యూట్యూబ్ శోధనలు చేసిన మోటరోలా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్, ఘటనలో ఉపయోగించిన హీరో ప్యాషన్ ప్రో మోటార్సైకిల్ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వి. మాధవి తెలిపారు. కేసులో దర్యాప్తు కొనసాగుతోందని ఆమె పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో విశేష కృషి చేసిన జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై రవి, ఏఎస్ఐ సంపత్తో పాటు దర్యాప్తు బృందంలోని పోలీసు అధికారులు, సిబ్బందిని ఏసీపీ వి. మాధవి అభినందించారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై రవి, ఏఎస్ఐ సంపత్తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భార్య వివరాలు అడిగిందని.. ప్రియురాలు దారుణ హత్య!

గుంటూరు/జూన్ 29/(జన సంఘర్షణ)



గుంటూరు, నగరంపాలెం: మూడేళ్లుగా సహజీవనం చేసిన మహిళ గొంతు నులిమి చంపిన కేసులో నిందితుడిని దుగ్గిరాల పోలీసులు అరెస్ట్ చేశారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని హాల్లో జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ... ఈ నెల 8వ తేదీన దుగ్గిరాల పాత లాకుల వద్ద కాల్వ కట్టపై గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించారు. పది రోజుల క్రితమే ఆమె మృతి చెందినట్లు తేల్చారు. తెనాలి జీజీహెచ్ శవాగారానికి మృతదేహాన్ని తరలించారు. పోస్టుమార్టం నివేదికలో గొంతు నులిమి ఆమెను హత్య చేసినట్లు వెల్లడైంది. ఉత్తర డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ పర్యవేక్షణలో మంగళగిరి గ్రామీణ సర్కిల్ పీఎస్ సీఐ ఏవీ బ్రహ్మం, దుగ్గిరాల పీఎస్ ఎస్ఐ వెంకట రవి దర్యాప్తు చేశారు. లుక్ అవుట్ నోటీసులను అన్ని పోలీస్టేషన్లకు పంపించారు. తిరుపతి జిల్లా గాజుల మండ్యం పీఎస్లో మహిళ అదృశ్యం కేసు నమోదైంది మృతదేహం వద్ద ఆధారాలతో మృతురాలు తిరుపతి జిల్లా రేణిగుంట మండలం పద్మానగర్ కుర్రాకాల్వకి చెందిన మీనాటి మేనక (40)గా గుర్తించారు. మేనక కుటుంబ సభ్యులను దుగ్గిరాల పోలీసులు పిలిచి వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులో బాపట్ల జిల్లా వెల్లబాడు గ్రామం వాసి వల్లభాపురం చిరంజీవి(25)ని శుక్రవారం నందివెలుగు సెంటర్లో అరెస్ట్ చేశారు. అతని నుంచి మొబైల్ఫోన్, లగేజీ, హ్యాండ్ బ్యాగ్లు, నకిలీ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పథకం ప్రకారమే దారుణం. చిరంజీవి మూడేళ్లుగా తిరుపతి ఓ ప్రైవేట్ కంపెనీలో రుణాలు రికవరీ చేసే విధులు నిర్వహిస్తున్నాడు. మేనక సైతం లోన్లకు సంబంధించి పనిచేసేది. మూడేళ్లుగా ఇద్దరు సహజీవనం చేస్తున్నారు. చిరంజీవికి రెండు నెలల క్రితం మరో యువతితో వివాహమైంది. పెద్దలు పంచాయితీ చేసి... రూ. ఐదు లక్షలు మూడు విడతలుగా మేనకకు చెల్లించేలా ఒప్పందం చేశారు. గత నెల 29వ తేదీన గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ లాడ్జిలో ఇద్దరూ రోజంతా గడిపారు... భార్య వివరాలు చెప్పాలని చిరంజీవిని మేనక నిలదీయడంతో వాదన చోటుచేసుకుంది. రాత్రికి ఇద్దరు ఆటోలో దుగ్గిరాల పాత లాకుల వద్ద కాలువ కట్టకు చేరారు. మళ్లీ వాగ్వాదం జరిగింది. ముందస్తు పథకంతో చిరంజీవి ఆమె గొంతు నులిమి, తలపై బండరాయితో మోది హత్య చేశాడు. సాంకేతిక ఆధారాలతో చిరంజీవిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసును ఛేదించిన మంగళగిరి గ్రామీణ పీఎస్ సీఐ ఏవీ. బ్రహ్మం, దుగ్గిరాల పీఎస్ ఎస్ఐ వెంకట రవి, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంసాపత్రాలు అందించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూన్ 2026

# అయోధ్య రామాలయ నిధుల దొంగతనం ప్రభుత్వ వైఫల్యం కాదా?

**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం**




**హనుమకొండ**

అయోధ్య రామాలయంలో రూ. 200 కోట్ల దొంగతనం జరిగిందని, దీనిపై పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి విరాళాలుగా సేకరించిన రూ. 1400 కోట్ల లెక్కలు, ప్రస్తుత ప్రకారం దాని విలువ రూ. 1,67,000 కోట్లకు పైగా ఉంటుందని, కానీ దానికి సరైన రశీదులు లేదా లెక్కలు లేవని విమర్శించారు.బిజెపి నాయకులు అయోధ్య రామాలయం నిధుల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది సామాన్య భక్తులు తమ కష్టార్జితాన్ని దేవుడిపై భక్తితో విరాళాలుగా ఇస్తే, ఆలయ పర్యవేక్షణ లోపాల వల్ల కోట్లాది రూపాయల నిధులు పక్కదారి పట్టడం, ఇంటి దొంగలే వాటితో విలాసవంతమైన జీవితాలు గడపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. రామమందిర నిర్మాణం, విరాళాల సేకరణ ప్రారంభం నుండి నిధుల నిర్వహణలో పూర్తి స్థాయి పారదర్శకత లేదని, లెక్కింపు, ఆడిటింగ్లో ఆలయ ట్రస్ట్ ఘోరంగా విఫలమైందని అన్నారు. కేవలం కొద్దిమంది తాత్కాలిక ఉద్యోగులను మాత్రమే నిందితులుగా చూపించి చేతులు దులుపుకోకుండా, ఈ విరాళాల గోల్మాల్ వెనుక ఉన్న పెద్దలు, ఆలయ ట్రస్టుకు చెందిన కీలక వ్యక్తుల పాత్రపై కూడా అత్యున్నత స్థాయి నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మహిళా గ్రామసభలో కీలక నిర్ణయం.. సాయిపేటలో మద్యపాన నిషేధానికి తీర్మానం

**-జూలై 11 నుంచి బెల్టు దుకాణాల్లో మద్యం విక్రయాలపై నిషేధం..**

**-ఉల్లంఘిస్తే రూ.20 వేల జరిమానా**

**ధర్మసాగర్**



సాయిపేట గ్రామంలో నిర్వహించిన మహిళా గ్రామసభలో మద్యపాన నిషేధంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ మహిళల విజ్ఞప్తి మేరకు గ్రామంలో బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.గ్రామ సర్పంచ్ ఆడాలి లక్ష్మీ నాగరాజ్ అధ్యక్షతన జరిగిన మహిళా గ్రామసభలో గ్రామ స్థాయి సమాఖ్య అధ్యక్షులు, సంఘ సహాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు. గ్రామంలో మద్యం విక్రయాలను అరికట్టాలని మహిళలు చేసిన వినతిని పరిశీలించిన పాలకవర్గం, జూలై 11, 2026 నుంచి గ్రామంలో బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలను నిషేధిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఆడాలి లక్ష్మీ నాగరాజ్ మాట్లాడుతూ, నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయించినట్లు గుర్తిస్తే రూ.20 వేల జరిమానా విధించడంతో పాటు గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాన్ని మద్యరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ జోగాల రాజేందర్, వార్డు సభ్యులు సోంపల్లి నాగరాజు, సోంపల్లి యుగంధర్, మామిడి రాజు, మండల కల్పన, గ్రామ యువ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో డయల్ యువర్ డీఎం.

**చెంగిచెర్ల :**



ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ ఎస్. స్వాతి తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో సోమవారం ఆమే మాట్లాడుతు డిపో పరిధిలోని పలు రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రయాణికుల సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్య డిపో మేనేజర్ సెల్ 78930 88433 నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

# ఎమ్మెల్యే నాగరాజు ఇంటి ముందు ధర్నా

- **లోపలికి వెళ్ళడానికి ప్రయత్నించిన కార్మికుల అడ్డుకున్న పోలీసులు**
- **కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి**
- **సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**





**హనుమకొండ :**

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఌ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు ఉదయం కుండలోని ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి మున్సిపల్ కార్మికులు ర్యాలీ గా బయలుదేరి సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఇంటి ముందు వందలాది మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు గేటు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మికులను సుబేదారి పోలీసులు అడ్డుకున్నారు దీంతో పోలీసులకి కార్మికులకు మధ్యన ఉద్రికుతత పరిస్థితులు నెలకొన్నాయి అక్కడే బయట నుంచి రెండు గంటల పాటు ధర్నా చేసినా అనంతరం ఎమ్మెల్యే సీసీ కి వినతిపత్రం సమర్పించి ధర్నా నిర్వహించారు....ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మున్సిపల్ కార్మికులకు ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రమేష్ డిమాండ్ చేశారు, కనీస వేతనాలు, క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ముఖ్యమంత్రి ఒక్క రూపాయి కూడా కార్మికులకు వేతనాలు పెంచకపోగా వారి శ్రమను దోచుకునే విధంగా పని భారాన్ని పెంచారని తీవ్రంగా విమర్శించారు... వెనుకబడిన దళిత కుటుంబాలకు చెందిన మున్సిపల్ కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారి వేతనాలు అడిగితే ఆర్థిక పరిస్థితి బాగాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని రమేష్ దుయ్యబట్టారు. చనిపోయిన కార్మికుల దహన ఖర్చులకు 30 వేల రూపాయలు ఇచ్చే పరిస్థితి లేదని, ప్రభుత్వ విధానాలకు నిరసనగా రాబోవు కాలంలో కార్మికుల ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రోంటాల కోటేశ్వర్, కొట్టే మల్లన్న, బొంకూర్ నాగరాజు, వెంకటస్వామి, రవీందర్, సురేష్, అనిల్, సునీల్, సుధాకర్, అశోక్, శ్యాంసుందర్, సువర్ణ, రేణుక, సంతోష, శివ నారాయణ,రమేష్, రాజేష్, శ్రీనివాస్, మధు కార్మికులు పాల్గొన్నారు.

# మాస్టర్ జి కళాశాలలో డిగ్రీ,పీజీ సిలబస్ పై అవగాహన సదస్సు

**-చీఫ్ గెస్ట్ గా పాల్గొన్న ఉన్నత విద్యా మండలి చైర్మన్**




**హనుమకొండ:**

హనుమకొండలోని మాస్టర్జీ డిగ్రీ పీజీ కళాశాలలో నూతన 2026-27 సంవత్సరం డిగ్రీ పీజీ సిలబస్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి మాట్లాడుతూ.. డిగ్రీ దండగ కాదు. పండుగ అని రాబోవు రెండు దశాబ్దాలు విద్యారంగం చాలా కీలకం అన్నారు.. కొత్తగా కొన్ని కోర్సులు తీసుకురావడం జరిగిందని ట్రెండింగ్ సబ్జెక్ట్స్ తీసుకురావడం జరిగిందని ప్రతి అధ్యాపకులు కొత్త సమాచారాన్ని నూతన సిలబస్ కు అనుగుణంగా అవగాహన పరుచుకుంటూ ముందుకు సాగాలని అలాగే కొత్త టెక్నాలజీని పునికిపుచ్చుకోవాలని అన్నారు. మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ.. అధ్యాపకులు ఎప్పటికప్పుడు నూతన సిలబస్ ను అవగాహన చేసుకుంటూ విద్యార్థులు అద్భుతంగా వాళ్ళు ఉద్యోగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు.. అలాగే కళాశాలలకు విశ్వవిద్యాలయం కు అనుసంధానం ఉండాలని అన్నారు. కొత్త కోర్సులు వచ్చినప్పుడు అవగాహన సదస్సు నిర్వహించుకోవాలని అన్నారు.కాకతీయ యూనివర్సిటీ ఓఎస్డి ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కొత్త సిలబస్ ను ఫ్రేమ్ చేయడంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి ఎన్నో సలహాలు ఇవ్వడం కూడా జరిగింది అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ప్రోలరామ్ మాట్లాడుతూ విద్యా సంస్థలు మరియు వివిధ సంస్థలతో అనుసంధానం ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ సంగం రెడ్డి అచ్యుత్ రాజ్, విశ్వ రాజ్, ధనరాజ్, లక్ష్మీ నరసింహారావు, సూర్యనారాయణ, ధనలక్ష్మి, స్రవంతి, శ్రీనివాస్, అశోక్, అనురాధ, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కల పంపిణీ

**గద్వాల్**





జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం రెండో రోజు సోమవారం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. మధుబాబు మాట్లాడుతూ, వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీల పిల్లలను కూడా గుర్తించి పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేస్తున్నామని, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని వైద్యాధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో పల్స్ పోలియో రూట్ పర్యవేక్షకుడు రంజిత్ కుమార్, హెలెన్, రామకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్కూర్ గ్రామ ఏరువాక పౌర్ణమి ఉత్సవాల్లో అపశృతి.. ఎద్దు ఢీకొని డీలర్‌కు స్వల్ప గాయాలు

**గద్వాల్,**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఎల్కూర్ గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గ్రామ ఉత్సవాల్లో అపశృతి చోటుచేసుకుంది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ డీలర్ తిప్పన్న నాయుడుకు వెనుక నుంచి ఒక్కసారిగా ఎద్దు రావడంతో, రైతులు పరిగెత్తిస్తున్న ఎద్దులు ఆయనను ఢీకొన్నాయి.ఈ ఘటనలో తిప్పన్న నాయుడుకు స్వల్ప గాయాలు కాగా, అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. వెంటనే అక్కడున్న గ్రామస్తులు ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.గ్రామ రైతులంతా ఏరువాక పౌర్ణమి వేడుకలను ఆనందంగా జరుపుకుంటున్న సమయంలో ఈ ఘటన జరగడం గ్రామస్తులను కలచివేసింది. అనంతరం గ్రామ పెద్దలు, రైతులు తిప్పన్న నాయుడును పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co